# ఈక్వల్ రైట్స్

రచన:– శ్రీశా

దామోదరం గారిల్లు యిదేనాండి?

న్యూస్ పేపరు చదువుకొంటోన్న దామోదరంగారు తలెత్తి చూసారు ఆ పిలుపువినవొచ్చినవైపు ఆవ్యక్తిని ఎగాదిగా చూస్తూ ఎవరుకావాలండి? అని అడిగారు

దామోదరంగారు కావాలి

నేనేనయ్యా ఆ దామోదరాన్ని యింతకూ మీరు?

నేను ప్రభాకర్ తమ్ముణ్ని సుధాకర్ని పరిచయం చేసుకొన్నాడు

ఓహో! మీరారండి అంటూ పక్కనే వున్న కుర్చీ చూపించాడు ఆయన.

హమ్మయ్య! తొందరగానే గుర్తుపట్టారు ఏ ప్రభాకరు ఎవరూ ఏమిటి అంటూ సవాలక్ష యక్ష ప్రశ్నలు వేయకుండా బతికించారు. అనుకొంటూ వొచ్చి కూర్చున్నాడు.

పేపరు మడిచి టేబుల్ మీద పడేసి రాధా! అంటూ కేకేశారు లోపలికి చూస్తూ.

ఏమిటండీ! అంటూ వో నలభై సంవత్సరాల స్త్రీ వొచ్చింది,

నే చెప్పాలా భవానీ ప్రసాదని నా ఫ్రెండు అతగాడి రెండో కొడుకు సుధాకర్ M A ఫస్ట్ క్లాసులో పాసై యిక్కడే హైద్రాబాదులో లెక్చరరుగా పనిజేస్తున్నాడు, అంటూ దామోదరంగారు భార్యకు ఆ కుర్రవాణ్ని పరిచయం చేశారు.

నమస్కారమండీ సుధాకర్ రాధకు నమస్కరించాడు వినయంగా ఆమె ప్రతి నమస్కారం చేసింది

నువ్వెళ్ళి అబ్బాయికి కాళ్ళు కడుక్కొండుకు నీళ్ళు పంపించుమన్న భర్త మాటలకు రాధమ్మగారుఇంట్లోకెళ్ళారు

ఆమె నా భార్యని వూహించే వుంటావు. నాకిద్దరే సంతానం మగపిల్లాడు సీతారాం రూర్కెలాలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. ఆడపిల్ల శైలజ B Sc పాసై ప్రస్తుతము యింటిదగ్గరే వుంటోంది అంటూ కుటుంబసభ్యుల్ని పరిచయం చేశారు దామోదరంగారు సుధాకరేమీ మాట్లాళ్ళేదు.

అబ్బా! యీ ఏడు ఎండలు దుంప తెంచేస్తున్నాయి సార్!

నన్ను మీరు మన్నించండి నసిగాడు సుధాకరు.

అదేం లేదు Give respect and take respect అన్నారు. అంచేత నేను మిమ్మల్ని మన్నించడంలో తప్పేమీలేదుగా నవ్వుతూ అన్నారాయన.

సుధాకరుకి వొప్పుకోక తప్పింది కాదు కొంతమ ది మనుషుల్లో అదేదో హిప్నాటిక్ ఇన్ఫ్లుయన్స్ వుంటుందట. అలాంటిదేదో ఆయనలో వుంటుండాలి లేకపోతే ఎవరి మాటల్ని అంత తేల్లిగా వొప్పుకోని సుధాకరు ఎదురు చెప్పలేకపోయాడు.

ఇంతలో చేతిలో నీళ్ళచెంబు పట్టుకొని యిరవై రెండు వసంతాల నవ జవ్వనివొచ్చి చెంబక్కడ పెట్టింది వెనుతిరిగివెళ్ళబోయేదల్లా వెళ్ళక తల్లి అలా కూర్చో అన్న తండ్రిమాటలతో ఆగిపోయింది కొత్త వ్యక్తి ముందు కూర్చునేందుకు బిడియపడ్తున్నట్టు అలాగే నిలబడి పోయింది,

సుధాకరు ఆమె వంక చూశాడు తెల్లగావున్నా సోగకళ్ళు, కొనదేలిన ముక్కు లేకపోతే ముఖంలో అంతం ఆకర్షణ వుండవు క్షణం సేపు ఆమెవంక చూసి యింక ఎక్కువసేపు చూట్టం సభ్యత కాదని సుధాకరు లేచాడు కాళ్ళు కడుక్కొండుకు.

చూడమ్మా! అమ్మని టిఫిన్ యిక్కడికే తెమ్మను

సరే అంటూ వెళ్ళిపోయింది శైలజ సుధాకరు కాళ్ళుకడుక్కొని వొచ్చి కూర్చున్నాడు

చూడు సుధాకర్! యీమె నా కూతురు శైలజ. చూశావుగా ఈమెను గురుంచి నీ అభిప్రాయము ఏమిటి?

అభిప్రాయానికేముందండీ అంటూ నసిగాడు దామోదరంగారు మరీ అలా సూటిగా అడిగేసరికి ఏం చెప్పాలో ఎలా చెప్పాలో తెలీక

అయితే యిక్కడికి నువ్వు వొస్తుంటే మీ నాన్న నీకేమీ చెప్పలేదూ? ఆశ్చర్యపోతూ అడిగారాయన

చెప్పారండి నా స్నేహితుడు దామోదర్రావు బొంబేలో వుంటున్నాడు చూడు నిన్ను చూడాలనుకొంటున్నాడు వాడూ, నేనూ చిన్ననాటి స్నేహితులం అంచేత వాడి మాట కాదనలేక నిన్ను పంపుతున్నాను వెళ్ళిరా అన్జెప్పారండి అంతకుమించి నాకేమీ చెప్పలేదు–

[తరువాయి 17వ పుటలో]

## ఉపనిషత్తు...

[6వ పుట నుండి]

నివి- నివారణకు 13 వ శతాబ్దమున శ్రీ విద్యారణ్యులవారు శాక్తాద్వైతముగా అద్వైతమును పునరుద్ధరించెను ఇటుల అద్వైతజ్ఞానమును తమయందు యిముడ్చుకొని ద్వంద భోధలు చేయుచు ద్వైతాద్వైతములుగా ద్వైతమతములు తయారయినవి-

10 వ శతాబ్దమున శ్రీ రామానుజునకు పూర్వము వేదమతములతో పరలోకప్రాప్తి పునరాగమనము జైన మతము సూక్ష్మశరీరమున ఆకాశగమనములుగా స్వప్నమున శరీరముల యందు పనిచేయు సూక్ష్మశరీరము జన్మలకు వచ్చునట్లు భావించబడెను. ఉపనిషతులయందుగాని బ్రహ్మసూత్రములందుగాని గీతయందుగాని సూక్ష్మ శరీరములు జన్మలకు వచ్చునట్లు చెప్పబడలేదు ఖండించినవి అమృతత్వము మోక్షముచే జ్ఞానముచే తెలుపబడినవి. శ్రీ ఆదిశంకరులు నాటికి జీవేశ్వరులు భిన్నమ్మలని వాదములేక ఖండించి యుండదు. జీవులు లేక జగన్మిథ్య బ్రహ్మ సత్యమని తెలిపియున్నాడు. జీవులు మిథ్యఅనగా పుట్టినవి గిట్టునవిగా తెలిపి యున్నారు. 10 వ శతాబ్దము నుండి జీవుడు వేరు ఈశ్వరుడు వేరు అని జన్మములెత్తువాడు జీవుడని ద్వైతములు తెలుపగ ఈ విద్యారణ్యులు 13 వ శతాబ్దజ్ఞానమున జీవేశ్వరులు భిన్నరూపులనుట భ్రాంతియని పంచభ్రమ నివారణమున తెలుపుచు ఒకేశక్తి భిన్న దేవతలుగా భావింపబడుచున్నదని శాక్తాద్వైతమున జీవబ్రహ్మైక్యమును శాంతివాదమున బోధించవలసి వచ్చినది. ఈ ద్వైతములు పరలోకప్రాప్తి దేవలోక ప్రాప్తిగాక ద్వైతభక్తితో ప్రళయాంతమువరకు పదవులయందుండి మరల జన్మలకు వచ్చునవై యున్నవి.

గీతయందు బౌద్ధముసధర్మార్థములతో కూడిన కర్మల సత్వరజోతమో గుణములను గుణకర్మ విభాగచాతుర్వర్ణము చెప్పియుండగా సత్వరజోతమో గుణముల సృష్టియని పురాణములల్లి జీవబ్రహ్మైక్యమున ఉపనిషత్తులు పెంచిభక్తి ప్రధనమై పురాణములందు ఉపనిషతులందు ద్వైతాద్వైతముల జ్ఞానమంత యిముడ్చి, జ్ఞానవాసిష్ఠము సీతారామాంజనేయము నారద భక్తిసూత్రములు ఇత్యాదులు రచించి యీ జ్ఞానమంతయు సృష్ట్యాది నుంచి గలదని ప్రచారము చేయుచున్నారు.

[సమాప్తము]

—నిడమర్తి వెంకటశేషగిరిరావు

---

[4వ పుట నుండి]

మొత్తానికి భలేవాడివయ్యా! మీ నాన్నగారెప్పుడూ యింతే ప్రతి విషయాన్నీ సస్పెన్స్‌లో వుంచుతూంటాడు చివరకు మీ అమ్మను పెళ్ళి చేసికొన్నప్పుడు అంతే చేసుకొనిదాకా ఇద్దరికి అనుమానమే పెదవనిచ్చేవాడూను

శైలజ టిఫిన్ ప్లేట్లు తెచ్చి టేబుల్ మీద పెట్టి తనూ వొక ప్లేటు తీసుకుని కూర్చుంది కబుర్లాడుతూ టిఫిన్లు పూర్తిచేశారు.

చూడమ్మా శైలూ! ఇతను సుధాకర్ లెక్చరర్ గా పనిచేస్తున్నాడు అంటూ అతన్ని శైలజకు పరిచయం చేశారు. ఇద్దరూ పరస్పరం నమస్కరించుకొన్నారు-

ఇతనెందుకొచ్చాడో నీకు తెలుసు కనుక వో గంటసేపు మీరిద్దరూ పరస్పరం చర్చించుకొండి నీ కిష్టమైతే ముహూర్తం పెట్టిస్తాను-

ఆయనగారి మాటలు సుధాకర్ని ఆశ్చర్యంలో ముంచేసినై. అందుకా అమ్మాయితలూపడం అతన్ని మరి తేల నివ్వకుండా చేసింది. ఇద్దరే మిగిలిపోయారు-

పార్కులో అయితే మనం ఫ్రీగా మాట్లాడుకోవచ్చు వెళ్దాం పదండి అంటూ బయల్దేరింది శైలజ అతని సమాధానం కోసంకూడా ఎదురు కుండ ఆమె ననుసరించక అతనిని తప్పలేదు తనెందుకు వొచ్చిందీ అప్పటిగ్గాని సుధాకర్‌కి బోధపడలేదు పార్కుదాకా ఎవరూ మాట్లాడలేదు-

చూడండీ మొదట మీరు నన్ను అడుగుతారా? నన్ను అడుగమంటారా అడిగింది శైలజ గడ్డిపరకల్ని పెరుకుతు

ఎందుకయినా మంచిదని మీరే అడగండి అన్నాడు

కట్నం గురించి మీ అభిప్రాయం?

నా కిష్టం లేదు

స్త్రీలు వుద్యోగం చేరడం మీద మీ వుద్దేశ్యం?

స్వతంత్ర భారతదేశంలో స్త్రీ, పురుషులు సమానహక్కులున్నై వాటిని కాదనేందుకు నాకు హక్కు, అధికారము రెండు లేవు

ఒకవేళ మీ కాబోయేభార్య వుద్యోగం చేస్తే ఆమె జీతం ఆమె కిష్టమైనట్టుగా ఖర్చుచేసే అధికారం ఆమెకుందనుకుంటాను- మీరేమంటారు?

అవునంటాను

ఇంతే నా ప్రశ్నలు- యిక మీరు అడగదల్చుకున్నదేదిటో అడగండి అన్న ధోరణిలో అంది

మగవాళ్ళు కట్నం తీసుకోడం గురించి మీ అభిప్రాయం?

[సశేషం]